


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గుంటూరు పల్నాడు

శుక్రవారం 15 ఆగస్టు 2025 - పేజీలు 8



# స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లు పూర్తి

## గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి వెల్లడి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో ఆగష్టు 15 వ తేదిన నిర్వహించే 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలను అధికారులు సమన్వయంతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ అధికారులకు సూచించారు. గురువారం స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో 79వ స్వాతంత్ర్య

మిగతా 3వ పేజీలో











# వైనాట్ 175 అన్నావ్? ఇప్పుడేమైంది?

- సొంత నియోజకవర్గ ప్రజలే ఛీకొట్టారు
- అహంకారానికి సరైన బుద్ధి చెప్పారు ?
- అభివృద్ధి వైపే ఓటేశారు
- టీడీపీ గెలుపుపై గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**
పులివెందుల కంచుకోటలో సైకిల్ సవారీ చేసిందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఫలితాల్లో వైసీపీని మట్టి కరిపించి తెలుగుదేశం పార్టీ విజయం సాధించిన సందర్భంగా స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ వైనాట్ 175 అని విర్రవీగిన జగన్మోహన్ రెడ్డి సైన్యానికి వైనాట్ పులివెందుల అని ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారని స్పష్టం చేశారు. రాష్ట్రంలోనే కాకుండా సొంత నియోజకవర్గంలోనూ ప్రజలకు జగన్ ను నమ్మే పరిస్థితిని కోల్పోయారని తెలిపారు. 30 ఏళ్లుగా ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ గెలుస్తున్నారని మండిపడ్డారు. తాము స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకున్నామని ప్రజలు చెప్పడం ప్రజాస్వామ్య విజయమని తెలిపారు. అహంకారానికి, అభివృద్ధికి మధ్య జరిగిన ఎన్నికల్లో ప్రజలకు అభివృద్ధి వైపే నిలిచారని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తోన్న కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ విధ్వంసం సృష్టించడమే జగన్‌కు తెలిసిన పాలన అని విమర్శించారు. ప్రజలిచ్చిన తీర్పును గౌరవిస్తూ సుపరిపాలన అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ యల్లావుల అశోక్, జాగర్లమూడి శ్రీనివాసరావు, నిజాం, గొల్ల ప్రభాకర్, కొనగల సత్యనారాయణ, గుడిమెట్ల దయారత్నం, హఫీజ్, వంగర ఏడుకొండలు, పాటిబండ్ల బలరాం, వేల్పూరి కిరణ్, అచ్చి కిరణ్, మాలకొండయ్య, కందుకూరి వెంకట్, జానీ, ప్రభాకర్, కుమార్, సలీం తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత సమయంలో నల్లపాడు ట్యాంక్ పూర్తి చేస్తాం

- తాగునీటి వనరుగా అభివృద్ధికి రాష్ట్ర అనుమతి
- 79.47 ఎకరాల చెరువు పునరుద్ధరణ
- తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం
- కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**
నగరాభివృద్ధికి వరుసగా సహకరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రభుత్వానికి గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గురువారం కృతజ్ఞతలు తెలియజేశారు. నల్లపాడు ట్యాంక్ (తెలగమాంబ చెరువు) పునరుద్ధరణ , తాగునీటి వసతుల అభివృద్ధి కోసం గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్‌కు అప్పగింతపై అనుమతి మంజూరు చేసినందుకు ఆయన స్పందించారు. ప్రత్తిపాడు నియోజకవర్గ అభివృద్ధి పట్ల తన కృతజ్ఞతను మరోకసారి చాటి చెప్పే విధంగా, ఈ నిర్ణయం ద్వారా స్థానికులకు శాశ్వత తాగునీటి సౌకర్యాలు కలుగుతాయని ఆయన అన్నారు. చెరువు పునరుద్ధరణతో భూగర్భ జలాల నిల్వలు మెరుగుపడి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, మైనర్ ఇరిగేషన్ శాఖ, సంబంధిత అధికారుల సహకారంతో పనులు వేగవంతం చేసి, సమయానికి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. మొత్తం 79.47 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువు, ప్రస్తుత సాగు అవసరాలు కొనసాగిస్తూ, చుట్టూ వాకింగ్ ట్రాక్ అలాగే పార్కు అభివృద్ధి కూడా చేస్తామన్నారు. ప్రజలకు శాశ్వత తాగునీటి వనరుగా మారేలా ప్రణాళికలు రూపొందించనున్నట్లు తెలిపారు. చెరువు అందాన్ని కాపాడుతూ, డీసిల్టింగ్ వంటి పనులు క్రమం తప్పకుండా చేపడతామని స్పష్టం చేశారు. "ప్రజల కోసం, అభివృద్ధి కోసం ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకుంటాం. ఈ అభివృద్ధి పనులకు అనుమతులు ఇచ్చినందుకు ప్రతీ ఒక్కరికీ ఆయన" మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రాజెక్ట్ మంజూరుకు సహకరించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ , జలవనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు ఎమ్మెల్యే బి. రామాంజనేయులు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వివాదాస్పదంగా పతాకావిష్కరణ వేడుకల ప్రకటన

**వినుకొండ మేజర్ న్యూస్ :** స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వినుకొండ మున్సిపల్ కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం వివాస్పదంగా మారింది.ప్రోటోకాల్ ప్రకారం ఈ కార్యక్రమం మున్సిపల్ ఛైర్మన్ దస్తగిరి నిర్వహించాల్సి ఉండగా, ఎటువంటి ప్రక్రియ పాటించకుండా ఆయన భార్య, వార్డు కౌన్సిలర్ షకీలా చే పతాక ఆవిష్కరణ నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ లేఖ విడుదల చేయడం చర్చనీయాంశంగా మారింది. పలువురు మేధావులు, రాజకీయ నాయకులు, ప్రజలు ఈ వ్యవహారంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆమె కౌన్సిలర్ మాత్రమే షకీలకు ఈ హక్కు ఎలా కల్పించారనే ప్రశ్నలు వేస్తున్నారు. ఛైర్మన్ అందుబాటులో లేకుంటే వైస్ ఛైర్మన్ పతాక ఆవిష్కరణ చేయాలి కానీ భార్య చేత చేయించడం ఎలాంటి నిబంధనల్లో ఉంది?" అని విమర్శిస్తున్నారు. అధికారులు అధికార పార్టీ నేతలకు కొమ్ము కాస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. షకీలా ఎప్పటి నుండి మున్సిపల్ ఛైర్మన్ అయ్యారు? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అయితే ఇది ఇలా ఉండగా ఇటీవల కాలంలో టిడిపిలో చేరిన వీరికి మున్సిపల్ కమిషనర్ ప్రాధాన్యతనిస్తూ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు లేకపోలేదు. గతంలో టీ నియోజకవర్గంలో వైసిపి ప్రభుత్వం లో కూడా శావల్యాపురం, వినుకొండ మండల పరిషత్ అధ్యక్షులు మహిళల కావడంతో వారి స్థానంలో మండల సమావేశాలు ను సైతం భర్తలే నడిపించడం ఆనవాయితీగా వస్తుంది. దానిని అడిగే ధైర్యం లేని అధికారులు వారికి వత్తాసు పలుకుతూ తలగాల్సి వచ్చేది. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించకుండా ఉంటే బాగుంటుందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు పట్టణవాసులు అడిగేదానిలో న్యాయం ఉన్నదని వారు లేని సమయంలో లేదా నియోజకవర్గ ఎమ్మెల్యే ఉండగా ఒక వార్డు కౌన్సిలర్ పతాక ఆవిష్కరణ చేయడంపై విమర్శలు గుర్తిస్తున్నారు. దీనిపై జరిగే వివాదాస్పదం ఎక్కడికి దారితీస్తుందో వేచి చూడాల్సిందే.

## నేడు డ్రైడే పాటించాలి : ఎక్సైజ్ సిఐ

ఈపూరు, మేజర్ న్యూస్ : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మద్యం దుకాణాల లైసెన్స్ దారులు డ్రైడే పాటించాలని ఎక్సైజ్ సిఐ డి.వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు. ఈపూరు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఈపూరు, రొంపిచర్ల, బల్లాపల్లి మండలాలలోని మద్యం దుకాణాలను మూసివేసేలా ఆదేశాలు జారీ చేసినట్లు సిఐ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం దుకాణం నిర్వహించడం, విక్రయించడం, కొనుగోలు చేసేవారిపై కేసు నమోదు చేసే చర్యలు తీసుకుంటామన్నారు.

## నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

సత్తెనపల్లి, మేజర్ న్యూస్ : స్థానిక సాయి కృష్ణ కఅష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సత్తెనపల్లి వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్న వైద్యులు డాక్టర్ సాయికృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వాతంత్ర దినోత్సవాన్ని ని పురస్కరించుకొని ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శిబిరంలో కార్డియాలజీ, పల్మనాలజీ, జనరల్ మెడిసిన్, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, ఎముకలు మరియు కీళ్ళ విభాగాలకు సంబంధించిన విశేష అనుభవం ఉన్న ప్రముఖ వైద్య నిపుణులు సేవలు అందించేదరని పేర్కొన్నారు. ఈ గొప్ప అవకాశాన్ని సత్తెనపల్లి పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని డాక్టర్ సింగరాజు సాయి కృష్ణ, డాక్టర్ సింగరాజు విద్య కోరారు. వివరాలకు ఫోన్ నంబర్స్: 08641 234555, 9932374 555 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని కోరారు.

## నేడు స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించనున్న ఎమ్మెల్యే జూలకంటి

**మాచర్ల, మేజర్ న్యూస్ :** సూపర్ సిక్స్‌లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 15 నుంచి మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణంనకు సంబంధించి సీఎం చంద్రబాబు స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో మాచర్లలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్త్రీ శక్తి పథకాన్ని కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పథకాన్ని ప్రారంభిస్తారని డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి గురువారం తెలిపారు.

## తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**బెల్లంకొండ, మేజర్‌న్యూస్ :** కృష్ణానది తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక తహశీల్దార్ టి.ప్రవీణ్. గురువారం సూచించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల నీటి జలాల మట్టం ప్రాజెక్టుల్లో అధికంగా పెరుగుతుందని, తద్వారా కృష్ణానది ఎక్కువ ప్రాంతానికి ఎక్కువ శాతం నీటిని విడుదల చేస్తారని, పరివాహక ప్రాంతంలో ఉండే ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పులిచింతల ప్రాజెక్టు పరిధిలోని ఎమ్మాజీగూడెం, గోపాలపురం, కొండ ఎత్తున ఉన్న చిట్యాల ప్రజలు వద్దకు వెళ్లి అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లు పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

దినోత్సవ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ లతో కలిసి పరిశీలించారు. పెరేడ్ గ్రౌండ్‌లో డయాస్, వివిధ శాఖలు ఏర్పాటు చేస్తున్న స్టాల్స్, విఐపి గ్యాలరీ, స్టూడెంట్స్ గ్యాలరీ, పబ్లిక్ గ్యాలరీ, మీడియా గ్యాలరీలను పరిశీలించి సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హెచ్ఆర్డీ, ఐటి ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ పాల్గొని జాతీయ పతాక ఆవిష్కరణ చేపట్టనున్నందున పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ మాట్లాడుతూ 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర హెచ్ఆర్డీ , ఐటి ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ పాల్గొని జాతీయ పతాక ఆవిష్కరణ చేపట్టనున్నారని , పెరేడ్ ఇన్స్పెక్షన్ , శకటాల పరిశీలన , విద్యార్థులచే జరిగే సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించిన అనంతరం విధుల్లో ప్రతిభ కనబరచిన ఉద్యోగులకు కమాండేషన్ సర్టిఫికెట్లు అందించడం జరుగుతుందన్నారు. అనంతరం వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలిస్తారన్నారు. పోలీసు పెరేడ్ గ్రౌండ్స్ ప్రధాన ద్వారం నుండి వీఐపీ లు మాత్రమే ప్రవేశం వుందన్నారు. మిగిలిన వారు నగరంపాలెం పోలీసు స్టేషన్ ప్రక్కనున్న ద్వారం నుండి మరియు ఆఫీసర్స్ క్లబ్ ప్రకనున్న ద్వారం నుండి గ్రౌండ్ లోకి ప్రవేశించాలన్నారు. వర్షాల నేపథ్యంలో గ్రౌండ్ బురద లేకుండ గుళక, చిప్స్ పోసి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. జాతీయ పతాక ఆవిష్కరణ శుక్రవారం ఉదయం 9 గంటలకు చేపట్టడం నుండి దాదాపు మధ్యాహ్నం 12.15 వరకు కార్యక్రమాలు జరుగునున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు సంబంధించి అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఫోటో మరియు ఎలక్ట్రానిక్ మీడియా వారికి ప్రత్యేకంగా పోడియం ఏర్పాటు చేయడం జరిగిందని తెలుపుతూ ఆర్గనైజ్డ్‌గా నిర్వహించేందుకు మీడియా వారు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ గంగరాజు, డీఆర్ఓ ఎన్.ఎస్.కె.ఖాజావలి, ఆర్ డి ఓ కె.శ్రీనివాస రావు, జెడ్పీ సీఈఓ జ్యోతిబసు, సిపిఓ శేషశ్రీ, పీడీ డీఆర్డీఏ విజయలక్ష్మీ, డియం అండ్ హెచ్ ఓ డాక్టర్ విజయలక్ష్మీ, పీడీ ఐసిడిఎస్ జ్ఞాన ప్రసూన, జిల్లా ఉపాధి అధికారి దుర్గాబాయి, డీడీ ఉద్యాన శాఖ రవీంద్ర, ఏపీ ఎంఐపీ పీడీ వజ్రశ్రీ, జీయంసీ అదనపు కమిషనర్ ఓబులేషు, అడిషనల్ ఎస్పీ హనుమంతు, తదితర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో ఉద్యోగాలకు గ్రీన్ సిగ్నల్

**గుంటూరు మేజర్ న్యూస్:** ఏపీఎస్ఆర్టీసీలో ఉద్యోగాల నోటిఫికేషన్ ఏపీఎస్ఆర్టీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏపీఎస్ఆర్టీసీలో పదవ తరగతి అర్హతతో ఉద్యోగాల భర్తీ చేసేందుకు సన్నద్ధంగా వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

- పోస్టులు: డ్రైవర్
- మొత్తం ఖాళీలు: 1500
- అర్హత: కనీసం 10వ తరగతి పాస్ అవ్వాలి.
- పని ప్రదేశం: ఏపీ రాష్ట్రవ్యాప్తంగా పని చేయాల్సి ఉంటుంది.
- వయస్సు: 22 సంఎం నుంచి 35సంఎం ఉండాలి. ఎస్సీ ఎస్టీ బీసీ ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 5 ఏళ్ల వయో సడలింపు, ఎక్స్ సర్వీస్ మెన్ కు 45 ఏళ్ల వరకు)
- డ్రైవింగ్ అనుభవం: కనీసం 18 నెలల హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ అనుభవం అవసరం. హెచ్ఎంవిలైసెన్స్ ఉండాలి.
- డ్యూటీ రకం: ఆన్-కాల్ (తప్పనిసరిగా అవసరమైనప్పుడు మాత్రమే పిలుస్తారు)
- శాలరీ: ఏపీఎస్ఆర్టీసీ రూల్స్ ప్రకారం ఉంటుంది.
- దరఖాస్తుల ప్రారంభతేదీ: ఆగస్టు 15, 2025

**ఫిజికల్ స్టాండర్డ్స్:**
కనీస హైట్: 160 సెం.మీ (5.2 అడుగులు) ఆరోగ్యంగా ఉండాలి. తెలుగు చదవడం, అర్థం చేసుకోవడం రావాలి.

- దరఖాస్తు విధానం:మీకు దగ్గరలో ఉన్న ఏపీఎస్ఆర్టీసీ డిపోకి వెళ్లడం అవసరమైన అన్ని డాక్యుమెంట్లు తీసుకెళ్లడం అక్కడే డ్రైవింగ్ టెస్ట్, ఫిజికల్ టెస్ట్, డాక్యుమెంట్ల వెరిఫికేషన్ పూర్తి చేయడం.
- డిపోకి వెళ్లేటప్పుడు ఈ సర్టిఫికెట్లు తప్పనిసరిగా తీసుకెళ్లాలి:
- 3 పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు
- డేటాఫ్ బర్త్ సర్టిఫికెట్
- 10వ తరగతి మెమో
- –హెచ్ఎంవి డ్రైవింగ్ లైసెన్స్ (వ్యాలిడ్ అయి ఉండాలి)
- ఫిట్నెస్ సర్టిఫికెట్ (ఆర్టీవోనుంచి పొందినది)
- కుల సర్టిఫికెట్ (ఉంటే మాత్రమే)
- ఎక్స్ సర్వీస్ మెన్ సర్టిఫికేట్ (ఉంటే మాత్రమే)

**ఎంపిక విధానం:**
ఈ ఉద్యోగం కోసం ఎలాంటి రాసే పరీక్ష ఉండదు. కింది మూడు దశల ఆధారంగా ఎంపిక జరుగుతుంది. మొదట డ్రైవింగ్ టెస్ట్, తరువాత ఫిజికల్ ఫిట్నెస్ టెస్ట్, చివరగా డాక్యుమెంట్ వెరిఫికేషన్ చేసి డ్రైవర్ పోస్టులకు ఎంపిక చేస్తారు.

- డ్రైవింగ్ టెస్ట్: ట్రాన్స్‌పోర్ట్ అధికారులు మీ డ్రైవింగ్ స్కిల్స్ చెక్ చేస్తారు.
- ఫిజికల్ ఫిట్నెస్ టెస్ట్: హైట్, ఆరోగ్యానికి సంబంధించిన ప్రాథమిక పరీక్షలు నిర్వహిస్తారు.
- డాక్యుమెంట్ వెరిఫికేషన్: మీరు సమర్పించిన డాక్యుమెంట్లను జాగ్రత్తగా పరిశీలిస్తారు. అర్హులు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరుతున్నారు.

# మార్గదర్శకుల సేవలకు అభినందనలు

**– అరుణకు ధన్యవాదాలు**
**– గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**



**గుంటూరు, మేజర్ న్యూస్ :** సమాజంలో ఆర్థిక అంతరాలను చెరిపేస్తూ పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే విధంగా చేపట్టిన పీ–4 కార్యక్రమంలో భాగస్వాములైన మార్గదర్శకులందరికీ ధన్యవాదాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. మాజీ మంత్రి డాక్టర్ శనక్కాయల అరుణ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ మహిళా కళాశాలలో పీ–4 కార్యక్రమం కింద రూ. 30 లక్షలతో నిర్మించిన మూడు తరగతి గదులను గురువారం ఎమ్మెల్యే నసీర్ చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పీ–4 ద్వారా బంగారు కుటుంబాల జీవన విధానంలో మార్పులు తీసుకొస్తున్నామని చెప్పారు. మార్గదర్శకులుగా తాము విద్యనభ్యసించిన పాఠశాలకు సేవ చేయాలనే సంకల్పంతో ప్రభుత్వ మహిళా కళాశాలలో మూడు తరగతి గదులు నిర్మించిన శనక్కాయల అరుణ గారికి ఎమ్మెల్యే నసీర్ కృతజ్ఞతలు తెలిపారు. సమాజసేవకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

**నూనె వారి ట్రస్ట్ ఆధ్వర్యంలో...**

నూనెవారి ట్రస్ట్ సేవలు అభినందనీయమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. నూనె వారి ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానికి నాజ్ సెంటర్లోని నూనెవారి సత్రంలో రూ. 1. 10 కోట్ల వ్యయంతో చేపట్టిన నిర్మాణాలను ఎమ్మెల్యే నసీర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూనె వారిట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన బ్లాక్‌లో ఆరు దుకాణాలు, రెండు గోడౌన్ల నిర్మాణాలు చేపట్టారని, ఇవి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జోష్నకుమారి, నరేంద్ర, డాక్టర్ విజయశ్రీ, డివిజన్ అధ్యక్షులు మండవ శ్రీనివాసరావు, బాజీ మాస్టర్, డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్, డాక్టర్ రాజకుమారి, కొనకళ్ళ సత్యనారాయణ, కోటా శేషగిరి, హరి, రాంబాబు, ఈవోలు. దుర్గాప్రసాద్, యజ్ఞ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విగ్నాన్ యూనివర్సిటీ ఇన్క్యూబేషన్ సెంటర్ సందర్శించిన ఈశ్వర్ కళాశాల విద్యార్థులు



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ విద్యార్థులు విగ్నాన్ యూనివర్సిటీ ఇన్క్యూబేషన్ సెంటర్‌ను సందర్శించి స్టార్టప్ ఎకోసిస్టమ్ ఆవిష్కరణలు వ్యాపారావకాశాలపై అవగాహన పొందారు. విద్యార్థులు ఇన్క్యూబేషన్ సౌకర్యాలు ఉత్పత్తి అభివృద్ధి దశలు నిధుల సమీకరణ మెంటర్‌షిప్ అవకాశాలను తెలుసుకున్నారు ప్రిన్సిపాల్ డా. జి నాగమల్లేశ్వర రావు మాట్లాడుతూ ఇలాంటి సందర్శనలు విద్యార్థులకి సిద్ధాంతాన్ని ప్రాక్టికల్ జ్ఞానంతో అనుసంధానం చేస్తాయి అన్నారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నజీమా పేర్కొంటూ అకడమిక్ పరిధిని దాటి విద్యార్థులు ఆవిష్కరణల్లో ముందుకు రావాలి అన్నారు మ్యానేజింగ్ డైరెక్టర్ డా. ఎస్కే మస్తాన్ షరీఫ్ అన్నారు. ఇండస్ట్రీ–అకడమిక్ కలయికతోనే మార్కెట్–రెడీ గ్రాడ్యుయేట్స్ తయారు అవుతారు అని సెక్రటరీ కారెస్పాండెంట్ ఎస్కే కరీం మొహిద్దీన్ మాట్లాడుతూ మా సంస్థలో పారిశ్రామిక వాతావరణాన్ని పెంపొందించడానికి కట్టుబడి ఉన్నాము అన్నారు. చైర్మన్ జనాబ్ మీరవలి మాట్లాడుతూ ఈ రోజు విద్యార్థులు రేపటి నాయకులు, వారికి సరైన అవగాహన ప్రేరణ ఇవ్వాలి అన్నారు ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసిన డా. షేక్ ముజీర్, హెచ్ఓడీ ఎంబీఏ & ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్, ఈ సందర్శన విద్యార్థులను సృజనాత్మక ప్రాజెక్టులు రూపొందించడానికి ప్రేరేపించిందని తెలిపారు.

# మురికిపేటలో షుమారు 50 ఇళ్లల్లోకి మురుగు, వర్షం నీరు

**– కల్వర్ట్, అవుట్ ఫాల్ డ్రైన్ నిర్మాణానికి ప్రతిపాదనలు**
**– నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**





**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** భారీ వర్షాల వలన రోడ్, మేజర్ డ్రైన్ కి లో లెవల్ ల్లో ఉన్న గుంటూరు నగరంలోని చుట్టగుంట మురికిపేటలో షుమారు 50 ఇళ్లల్లోకి నీరు వెళ్లిందని, ఆయా ప్రాంతంలో కల్వర్ట్, అవుట్ ఫాల్ డ్రైన్ నిర్మాణం చేయడం ద్వారా శాశ్వత పరిష్కార చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. గురువారం ఉదయం నుండే మురికిపేటలో పర్యటించి, వర్షం నీరు నిలిచిన గృహాల నివాసితులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకొని జిఎంసి నుండి అండగా ఉంటామని తక్షణం త్రాగునీటి సరఫరా, భోజనం అందించి, సదరు ప్రాంతంలో డ్రైన్ ఆక్రమణల తొలగింపును స్వీయ పర్యవేక్షణలో చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చుట్టగుంట మురికిపేటలోని 120 ఇళ్లకుగాను 50 ఇళ్లు వర్ష ప్రభావిత ముంపుకు గురయ్యాయన్నారు. ఆయా నివాసితులు పునరావాస కేంద్రాలకు వెళ్లడానికి ఇష్టపడని కారణంగా వారికి మధ్యాహ్నం, రాత్రికి భోజనం అందిస్తామని తెలిపారు. వర్షం అధికంగా కురవడం వలన డ్రైన్ ఓవర్ ఫ్లో జరిగి లో లెవల్ ల్లో ఉన్న మురికిపేటలోకి వర్షం నీరు వెళ్ళిందన్నారు. ఇప్పటికే మురికిపేటలో అంతర్గత రోడ్లు మంజూరు చేయడం జరిగిందని, త్వరలో అవుట్ ఫాల్ డ్రైన్, చిలకలూరిపేట రోడ్ వైపు ప్రధాన కల్వర్ట్ నిర్మాణం చేపట్టి శాశ్వత ప్రాతిపదికన మురుగు నీరు కాలనీలోకి వెళ్లకుండా చర్యలు తీసుకుంటామన్నారు. గత ఏడాది కాలం నుండి డ్రైన్లలో పూడిక తీత, ఆక్రమణల తొలగింపు ద్వారా నగరంలో వర్షం వలన పెద్ద ఎత్తున నష్టం కలగలేదని, ఆక్రమణల తొలగింపు నిరంతర ప్రక్రియగా చేపడతామన్నారు. మురికిపేటతో పాటు నగరంలోని ఇతర లోతట్టు ప్రాంతాల్లో కూడా ప్రజలకు అవసరమైన ఆహారం, త్రాగునీరు అందించేందుకు స్థానిక కార్పొరేటర్లు, అధికారులు సమన్వయంతో కృషి చేస్తున్నారని, నగర ప్రజలు ఏ సమస్య ఉన్న జిఎంసి కాల్ సెంటర్ 0863 2345103 కి కాల్ చేస్తే సత్వరమే చర్యలు తీసుకుంటామని తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన ఆక్రమణల తొలగింపు, వర్షం నీరు బెయిల్ అవుట్ మురికిపేటకు నల్లపాడు పరిసర ప్రాంతం నుండి కూడా భారీగా వర్షం నీరు రావడంతో పాటు డ్రైన్ పై ఆక్రమణల వలన కూడా స్థానిక నివాసాల్లోకి నేరు రావడం గమనించిన నగర కమిషనర్ యుద్ధ ప్రాతిపదికన ఉదయం 8 గంటల నుండి 7 జేసిబీలు, ట్రాక్టర్లతో ఆక్రమణల తొలగింపు చేపట్టడం జరిగింది. వర్షం నీటిని డ్రైన్‌లోకి మళ్లించడంతో పాటు ఆయిల్ ఇంజిన్ల ద్వారా బెయిల్ అవుట్ చేయడం, ఇసుక బస్తాలు వేసి కాలనీలోకి నీరు వెళ్లకుండా తక్షణ చర్యలు తీసుకున్నారు. పర్యటనలో ఇంచార్జి ఎస్ఈ సుందర్రామిరెడ్డి, డిసిపి సూరజ్ కుమార్, ఇంచార్జి ఎంహెచ్ఓ రామారావు ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులు, పాల్గొన్నారు.

# జిల్లాలో 2.26 మీటర్లు పెరిగిన భూగర్భ జల నీటి మట్టం

**– ముఖ్యమంత్రికి వివరించిన జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు**










**నరసరావుపేట మేజర్ న్యూస్ :** గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది జిల్లాలో సగటున 2. 26 మీటర్ల మేరకు భూగర్భ జల నీటి మట్టం పెరిగిందని జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వివరించారు. భూగర్భ జలం 30 మీటర్ల అడుగున ఉండే బొల్లాపల్లి మండలం, వెల్దుర్తి మండలాల్లో సైతం వరసగా 6 మీ, 3 మీ. లు పెరిగిందని తెలిపారు. జిల్లాలో పెద్ద ఎత్తున చేపడుతున్న ఫారం పాండ్ల నిర్మాణాల వల్ల వచ్చే ఏడాది సైతం భూగర్భ జల మట్టం పెరిగే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సమగ్ర నీటి నిర్వహణలో సాగునీటి సంఘ సభ్యులను, రైతులను భాగస్వాములను చేస్తామని తెలిపారు. గురువారం మధ్యాహ్నం సాగునీటి సంఘ సభ్యులతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పదిహేను రోజుల్లో అన్ని ప్రాజెక్టులకు రిపేర్లు, కాల్వల్లో పూడిక తీత పనులు పూర్తి కావాలని ఆదేశించారు. భూగర్భ జల మట్టం 20 మీటర్లు, 10 మీటర్ల దిగువన ప్రాంతాల్లో జల మట్టం పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై శాస్త్రీయ బద్ధమైన ప్రణాళిక తయారు చేయాలన్నారు. కార్యక్రమంలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు కమిటీ చైర్ పర్సన్ కాంతారావు, చీఫ్ ఇంజినీర్ బి. శ్యామ్ ప్రసాద్, ఎస్. ఈ కృష్ణ మోహన్, సాగునీటి సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మస్తాన్ దర్గాలో జరుగుతున్న అక్రమాలకు చెక్



**గుంటూరు ఈస్ట్, మేజర్ న్యూస్:** గుంటూరు నగరంలోని హజరత్ కాలే మస్తాన్ షావలి దర్గా లో జరుగుతు అక్రమాలకు త్వరలోనే చెక్ పనుందని తెరపడ ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఖాజా వలి ప్రకటనలో తెలియజేశారు. దర్గా లో జరుగుతున్న అవకతవకలపై అక్రమాలపై ఇటీవల వక్ఫ్ బోర్డు అధికారులు పరిశీలించి నివేదికను ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది. ధర్మకర్త అయినటువంటి రావి రామ్మోహన్రావునూ తొలగించి దర్గాను వక్ఫ్ బోర్డు మేనేజ్మెంట్ లోకి తీసుకోవాలని సూచించిందని కొంతమంది ఉన్నతాధికారుల సహకారంతో రావి రామ్మోహన్రావు దర్గాను మేనేజ్మెంట్ లోకి తీసుకొనియకుండా అడ్డుపడుతున్నారని ఖాజావలి ధ్వజమెత్తారు. తాము గతంలో2019 లోనే దర్గాలో జరుగుతున్న అవకతవకలపై బోర్డుకు ఫిర్యాదు చేయడం జరిగిందని అప్పటినుండి దీనిపై ఎటువంటి విచారణ చేయలేదని ఆయన అన్నారు. అయితే తాము చేసిన ఫిర్యాదు పై ఇటీవల సర్కార్ అనే అధికారిని ఎంక్వైరీ ఆఫీసర్ గా నియమించడం జరిగిందని, దర్గాపై విచారణ గురించి మా వద్ద ఉన్న ఆధారాలను సమర్పించవలసిందిగా ఈ నెల 12వ తేదీన అధికారికంగా నోటీసు ఇవ్వడం జరిగిందని, త్వరలో పూర్తి వివరాలు అందిస్తామని తెలిపినట్టు ఖాజావలి పేర్కొన్నారు.

దర్గాలో రావి రామ్మోహన్రావు తన ఇష్టారాజ్యంగా పెత్తనం చేస్తున్నాడని అంత్రాలా దగ్గర నుండి అవినీతి ప్రారంభమవుతుందని దర్గాలో జరుగుతున్న ప్రతి విషయంలోనూ భక్తులను దోచుకుంటున్నారని భక్తుల విశ్వాసాన్ని సొమ్ము చేసుకుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు. భక్తుల నుండి వచ్చే విరాళాలకు దర్గాలో వచ్చే ఆదాయానికి ఎటువంటి లెక్కలు లేకుండా ధర్మకర్తగా చెప్పుకునే వ్యక్తి తన ఇష్టారాజ్యంగా చేస్తున్నాడని ప్రతి సంవత్సరంవక్ఫ్ బోర్డుకు లెక్కలు చెప్పవలసిన ధర్మకర్త చెప్పకుండా ఆ డబ్బులను సైతం తన సొంత ఖర్చులకు వాడుకుంటున్నారని ఆయన అన్నారు. త్వరలో దర్గాలో జరుగుతున్న అక్రమాలపై పూర్తి నివేదికను విచారణ అధికారికి సమర్పిస్తామని అప్పటికి చర్యలు తీసుకోకుంటే ధర్మకర్తను తొలగించాలని ఉద్యమం ప్రారంభిస్తామని ఖాజావలి హెచ్చరించారు.

# ముంపునకు గురైన ప్రాంతాల్లో ఆహార ప్యాకెట్లు పంపిణి

**– నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు**



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** నగరంలో వర్షపు నీటికి ప్రభావితమైన చుట్టుగుంటలోని మురికిపేట ప్రాంత ప్రజలకు నగర పాలక సంస్థ అండగా ఉంటుందని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. గురువారం వర్షపు నీటి ప్రభావిత ప్రాంతాలైన చుట్టగుంట, మురికిపేట ప్రాంతాలలో కమిషనర్ తో కలిసి మేయర్ పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలో, చుట్ట ప్రక్కన ప్రాంతాలలో గత రెండు రోజులుగా కురుస్తున్న వానల కారణంగా ఎగువ నుండి వర్షపు నీరు చుట్టుగుంట, మురికి పేట ప్రాంతాలలో భారీగా వరద నీరు చేరి, సదరు ప్రాంతాలలోని గృహ సముదాయాలలోకి వర్షపు నీరు చేరిందని, దాని కారణంగా స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని తెలుసుకొని, ఆయా ప్రాంతాలలో అధికారులతో కలిసి పర్యటించి ముంపు కారణమైన డ్రైన్ ఆక్రమణలను గుర్తించి వాటిని యుద్ధ ప్రాతిపదికన తొలగించామన్నారు. భవిష్యత్ లో మరల ఆక్రమణలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వర్షపు నీరు బెయిల్ అవుట్ పూర్తైన అనంతరం, సదరు ప్రాంత ప్రజలకు ఆహార ప్యాకెట్లను అందజేశారు. మరల భారీ వర్షాల కారణంగా ఇబ్బందులు ఏమైనా ఎదురైతే ప్రజలు, నగర పాలక సంస్థ ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ 0863–2345103 నెంబర్ కు ఫోన్ చేయాలని తెలియచేశారు. సదరు కార్యక్రమంలో కార్పొరేటర్లు ఈరంటి వరప్రసాద్, అచ్చాల వెంకట రెడ్డి, డిప్యూటీ కమిషనర్ టి. వెంకటకృష్ణయ్య, ఇంచార్జ యస్. ఈ సుందర రామి రెడ్డి, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్, ప్రజారోగ్య అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# అవయవదానం ప్రాణ దానంతో సమానం

**– ప్రపంచ అవయవదాన దినోత్సవం సందర్భంగా కిమ్స్ శిఖర హాస్పిటల్‌లో ఆన్సరింగ్ ది కాల్**
**– ప్రపంచ అవయవ దాన దినోత్సవం సందర్భంగా కిమ్స్ శిఖర హాస్పిటల్ ఆధ్వర్యంలో గురువారం ఆన్సరింగ్ ది కాల్**






**గుంటూరు ఈస్ట్, మేజర్ న్యూస్ :** ప్రపంచ అవయవదానం సందర్భంగా పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది:– ఈ సందర్భంగా కిమ్స్ శిఖర హాస్పిటల్ ఆన్సరింగ్ ది కాల్' అనే థీమ్‌తో నిర్వహించారు, కిమ్స్ శిఖర హాస్పిటల్ వైద్య బృందం అవయవ దానం యొక్క ప్రాముఖ్యత మరియు సమాజంపై దాని ప్రభావం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు, అవయవ దానం ప్రాణదానంతో సమానమని, అవయ దానం చేయడం అనేది మరణించినా తిరిగి జీవించడం అని, అవయవ దానం ద్వారా మరొకరికి జీవితాన్ని ఇవ్వడం, మనకు పునఃజన్మ అని, ఒక వ్యక్తి అవయవ దానం వల్ల సుమారు ఎనిమిది మంది ప్రాణాలను కాపాడ గలడు, అవయవాలను కేవలం దానం ద్వారా మాత్రమే సమకూర్చు కోగలమే కానీ ఎన్ని కోట్లు ఖర్చు చేసినా అవయవాలను సృష్టించ లేమని, అవయవ దానానికి మించిన గొప్ప దానం మరొకటి లేదని, అవయవ దానానికి అప్పుడే పుట్టిన శిశువు నుండి 90 ఎళ్ళ వయస్సు వారు కూడా అవయవ దానం చేయవచ్చని, కావున సమాజంలో అవయవ దానం పై ఉన్న అపోహలను తొలగిస్తూ.. ప్రతీ ఒక్కరూ ఈ అవయవ దానం పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు ముందుకు రావాలని, కిమ్స్ శిఖర హాస్పిటల్ నందు అవయవ మార్పిడి శస్త్రచికిత్స లు అందుబాటులో ఉన్నాయని, అవయవదానం చేయదలచిన వారు జీవన్ థాన్ పోర్టల్‌లో తమ పేరు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని కిమ్స్ శిఖర హాస్పిటల్ వైద్యుల బృందం తెలియజేశారు, అదేవిధంగా ప్రభుత్వం జీవన్‌దాన్ పోర్టల్ ద్వారా అవయవ కేటాయింపులు, నిరీక్షణ జాబితాలను నిర్వహించడం, మరియు ప్రజలలో అవగాహన కల్పించడం ద్వారా అవయవ మార్పిడిని సులభతరం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని, రాష్ట్ర అవయవ దానం మరియు మార్పిడి కార్యక్రమంలో పాల్గొనడానికి గ్రహీతలు మరియు దాతలు ఇద్దరికీ పోర్టల్‌లో పేరు నమోదు చేసుకోవడం అవసరం అని, ఈ అవయవ మార్పిడి శస్త్రచికిత్సల కార్యక్రమం లో కిమ్స్ శిఖర హాస్పిటల్ కూడా ఒక భాగమని చెప్పడానికి మేము గర్విస్తున్నామని తెలిపారు, ఈ కార్యక్రమంలో డాక్టర్: సూర ప్రదీప్ కుమార్ రెడ్డి, డాక్టర్ చిట్టెం లక్మణ్ రావు, డాక్టర్ విష్ణు ప్రసాద్, డాక్టర్ ప్రతాప్ మౌళి, డాక్టర్ శరత్ చంద్ర గార్లు పాల్గొని ప్రసంగించారు.

# ఇంజనీరింగ్ రెండో కౌన్సిలింగ్ సీట్లు అలైట్మెంట్ ను వెంటనే చేయాలి

**– ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం కిరణ్ డిమాండ్**

**గుంటూరు మేజర్ న్యూస్ :** భారత విద్యార్థి ఫెడరేషన్–(ఎస్ఎఫ్ఐ)గుంటూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రెస్మీట్ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం కిరణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇంజనీరింగ్ విద్యార్థులకు రెండో విడత కౌన్సిలింగ్ నిర్వహించి దాదాపు 20 రోజులు గడిచింది నేటికీ విద్యార్థులకు సీట్లు అలాట్మెంట్ చేయలేదు జూలై 22వ తేదీన కౌన్సిలింగ్ ప్రక్రియ ముగిసింది కానీ నేటి వం–కు విద్యార్థులకు ఏ కాలేజీలో సీట్లు పొందారని వివరాన్ని తెలియజేయకపోవడం దారుణమని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కిరణ్ విమర్శించారు. కేవలం ప్రైవేట్ యూనివర్సిటీల గొంతెమ్మ కోరికలు తీర్చేందుకు అనేక రకాలుగా ప్రభుత్వం విద్యార్థులను ఇబ్బంది పెడుతుందని తెలిపారు ఇటీవల అమరావతిలో ప్రైవేటు యూనివర్సిటీలు ఏ పీ సెట్ ద్వారా వచ్చిన విద్యార్థుల్ని తమ యూనివర్సిటీల్లో జాయిన్ చేసుకోమని విషయాన్ని ప్రకటన రూపంలో తెలియజేశారు దానికి వత్తాసు పలుకుతూ కొన్ని యూనివర్సిటీలు కోర్టులో ద్వారా ప్రయత్నాలు చేసి అడ్మిషన్లు ఆపేందుకు ప్రయత్నం చేస్తున్నారు ప్రభుత్వం వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా విద్యార్థుల నష్టపరిచేందుకు కోర్టులో ఉన్న విషయం అనేటువంటి సాకు తోటి నేటి వరకు విద్యార్థులకు సీట్లు కేటాయించలేదు పూర్తిస్థాయిలో విచారణ చేస్తే రాజధాని ప్రాంతంలో భూములను పేద విద్యార్థులకు పెద్దినందించాలనే దయంతోనే తక్కువ రేట్లకు భూములను ఇచ్చారు కానీ ఇప్పుడు ఫీజులు కట్టే విద్యార్థులకు




మాత్రమే తమ వేణువర్సీట్లల్లో ప్రవేశాలు ఇస్తామని తెలియజేయడం సిగ్గుచేటని తక్షణమే ప్రైవేటు యూనివర్సిటీలో విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వాలని లేనిపక్షంలో ప్రైవేటు యూనివర్సిటీలో గుర్తింపును రద్దుచేసి చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎస్కే సమీర్ ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి ఏ యశ్వంత్ ఎస్ఎఫ్ఐ నగర ఉపాధ్యక్షులు ఎస్కే సుభాని తదితరులు పాల్గొన్నారు.

## పులివెందుల జెడ్పీటీసీ గెలుపు

# సుపరిపాలనకు ప్రజల బహుమతి : చీఫ్ విప్ జీవీ

**– వైసీపీ గెలిస్తే వీరత్వం, ఓడితే ప్రజాస్వామ్యం లేదనడం జగన్ దివాళకోరుతనానికి నిదర్శనం**
**– జగన్ చంద్రబాబును విమర్శించడం కాదు, పార్టీ మూసుకుని తీర్థయాత్రలకు పోతే బెటర్: జీవీ**


**వినుకొండ మేజర్ న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్‌లో ఏడాది కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సుపరిపాలనకు ప్రజల చూపించిన నమ్మకం, వారిచ్చిన బహుమతే పులివెందులలో చారిత్రాత్మక విజయం అన్నారు చీఫ్‌విప్, విను కొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. అంతే గాక చరిత్రలో తొలిసారిగా జగన్ రెడ్డి కుటుంబానికి పెట్టని కోటగా భావించిన పులివెందులలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మారెడ్డి లత ఘన విజయం సాధించడం ప్రజాస్వామ్య పునరుజ్జీవనానికి నిదర్శనంగా పేర్కొన్నారు. గురువారం ఈ మేరకు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ తరఫున విజయం సాధించిన లతారెడ్డికి అభినందనలు తెలిపిన ఆయన వైకాపాకు 685 ఓట్లు మాత్రమే రావడం, డిపాజిట్ కూడా కోల్పోవడం, జగన్‌రెడ్డి, వైకాపా స్వయంకృతం అన్నారు. దశాబ్దాల తర్వాత పులివెందులలో ఓటర్లకు రిగ్గింగ్, బెదిరింపుల భయం లేకుండా, స్వేచ్ఛగా ఓటు వేయగల వాతావరణం




కలగడంతోనే ప్రజాస్వామ్యానికి ఈ విజయం లభించినట్లు భావిస్తున్నామన్నారు. తాము కూడా వైకాపా తరహాలో మేము రాజకీయాలు చేసి ఉంటే, 11 మంది అభ్యర్థులు పోటీలోనే నిలిచి ఉండేవారా అని జగన్‌ను ఉద్దేశించి ప్రశ్నించారు. నిజానికి ఒంటిమిట్ట, పులివెందులలో ఓటవిం ఖాయమని తెలిసి కారణాలు వెతకడం, ప్రజలను తప్పు పట్టడం అనేది ఓడిపోయిన జగన్ విపరీత మానసిక స్థితికి ఉదాహరణగానే కనిపిస్తోందన్నారు. గెలిచినప్పుడు వీరత్వం, ఓడిపోయినప్పుడు ప్రజాస్వామ్యం లేదనడం జగన్ దివాళా రాజకీయాలు కాక మరేంటని చురకలు వేశారు. అన్నింటికంటే మించి జగన్ చంద్రబాబును విమర్శించడంతో పాటు రాజకీ యాలే మానేసి పార్టీ మూసుకుని తీర్థయాత్రలకు వెళ్ళడం మంచిదని ఎద్దేవా చేశారు. కేంద్ర బలగాలు కాదు, అంతర్జాతీయ బలగాలు పెట్టినా, చచ్చిన వైకాపాను మళ్ళీ లేపడం అసాధ్యమన్న జీవీ గతంలోనే వైకాపా గెలిచినప్పుడు, కుప్పం మున్సిపాల్టీని కైవసం చేసుకున్నప్పుడు జగన్ అలానే చేశారని తూర్పారబట్టారు. ఒక్కమాటలో చెప్పాలంటే పులివెందులలోనే జగన్ పతనం మొదలైందని, లోకేష్ నాయకత్వంలోని తెలుగుదేశం దూకుడుకు కూడా ఈ ఫలితాలు అద్దం పడుతున్నాయన్నారు. పులివెందుల ప్రజలు, కూటమి కార్యకర్తలు, మద్దతుదారులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# నూతన వస్త్ర బహూకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :**

పట్టణంలోని పాలపాడు రోడ్డు నందు ఎస్ ఎన్ ఆర్ కన్వెన్షన్ లో బీరం భాస్కర్ రెడ్డి కూతురు కుమారుడి నూతన వస్త్ర వేడుకల్లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నరసరావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి మరియు వైయస్సార్సిపి నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ సభ్యుల ఆర్థిక చేయూత



**పెదకాకాని మేజర్ న్యూస్ :** నంబూరు గ్రామంలో వరద ఉధృతికి కొట్టుకుపోయిన 8వ తరగతి విద్యార్థి నేలపాటి యోహాను కుటుంబానికి చేయూతగా గ్రామంలోని ఎమ్మార్పీ ఎస్ గ్రూపు సభ్యులు విరాళాలుగా సేకరించిన 52,000 నగదును కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో నంబూరి చిట్టిబాబు, రాజశేఖర్, రాంబాబు, తాతయ్య, కోటేశ్వరరావు, విజయ్ కుమార్,ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి





**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :**

ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దుగ్గిరాల తాసిల్దార్ ఐ సునీత తెలిపారు. భారీ వర్షాల కారణంగా శిథిలావస్థలో ఉన్న. గోడలు ,పాత భవనాలు కూలిపోయే ప్రమాదం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. లోతట్టు ప్రాంత ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని కోరారు .దుగ్గిరాల తాసిల్దార్ కార్యాలయం నందు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ముఖ్యంగా వీర్లపాలెం ,గొడవర్రు , పెద్ద కొండూరు గ్రామస్తులు కృష్ణా నది ప్రవాహం అధికంగా ఉన్నందున వేటకు పశువుల్ని మేపుటకు నదిలోనికి వెళ్ళరాదని సూచించారు .దుగ్గిరాల గ్రామంలోని చెన్నకేశవ నగర్ నందుకమ్యూనల్ సైట్ లో నీట మునిగిన ఇండ్లను తాసిల్దార్. సునీత , ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు పంచాయతీ సెక్రెటరీ కే .వివేకానంద ,తదితరులు పరిశీలించారు. వర్షపు నీరు ఇండ్ల నుండి బయటకు వెళ్లేందుకు తగు ఏర్పాటులను చేశారు.

## నష్టపోయిన ప్రతి రైతుకు అండగా ఉంటాం ఎమ్మెల్యే ధూళిపాళ్ల



**పెద్దకాకాని మేజర్ న్యూస్ :**
అకాల వర్షాల వలన వరద ఉధృతికి జలదిగ్బంధనంలో ఉన్న నంబూరు గ్రామం లో గురువారం పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు సంఘం డైరీ చైర్మన్ ధూళిపాల నరేంద్ర కుమార్ పర్యటించినారు . ఈ సందర్భంగా నరేంద్ర మాట్లాడుతూ నంబూరు గ్రామం సెంటర్లో ఉన్న చపాటా స్థానంలో కొత్త బ్రిడ్జి నిర్మాణం కోసం ఎక్స్ మెంట్లు తయారు చేయవలసిందిగా సమంత అధికారులకు వెంటనే ఆదేశాలు ఇచ్చినారు హై లెవెల్ ఛానల్ కు పడిన గండిని వెంటనే పుడ్చాలిని సంబందించిన అధికారులుకు ఆదేశాలు ఇచ్చారు. నంబూరు గ్రామ చివర ఉన్న మురుగు కాలవను పరిశీలించి కాలువలో ఉన్న చెట్లు తూటికాడలను వెంటనే తీయాలని భవిష్యత్తులో వెడల్పు చేయడానికి సర్వే చేయించి ప్రణాళికలు రెడీ చేయవలసిందిగా అధికారులకు ఆదేశించినారు. పంట పొలాల్లో వరద నీరు పడకుండా తగిన విధంగా భవిష్యత్తులో కాలవల్లో వెడల్పు చేయవలసిందిగా. మునిగిపోయిన ప్రతి రైతు నష్ట పరిహారం అందించే విధంగా లబ్ధిదారులు తయారు చేయవలసిందిగా అధికారులను ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శివాలయంలో సాముహిక శ్రావణమాస వరలక్ష్మీ వత్రములు

**పెదకాకాని మేజర్ న్యూస్ :**
శ్రీ మల్లేశ్వరస్వామి దేవస్థానములో శ్రావణ శుక్రవారము. ఉచిత సాముహిక శ్రావణ మాస వరలక్ష్మీ వత్రములు దేవస్థాన వేదపండితులు, అర్చకస్వాములచే నిర్వహిస్తున్నట్లు ఆలయ ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమార్ తెలిపినారు. ఉదయం గం. 8.00 లకు ప్రారంభమగు ఉచిత సాముహిక శ్రావణమాస వరలక్ష్మీ వత్రములు నందు భక్తులకు ఏ విధమ్కైన అసౌకర్యము కలుగకుండ తగిన ఏర్పాటు చేస్తునట్లు తెలిపారు. దేవస్థానము వారిచే పసుపు, కుంకుమ, జాకెట్ ముక్కమరియు అ- ష్టలక్ష్మి దేవి రూపు అమ్మవారి ప్రసాదముగా ఉచితముగా భక్తులకు అందజేయబడునని తెలిపారు. పూజ అనంతరము పూజ చేసుకొను ముత్తయిదువులకు దేవస్థాన అన్నప్రసాద భవనము నందు అన్నప్రసాదము వితరణ జరుగునని తెలిపారు. అధిక సంఖ్యలో మహిళలు శ్రావణమాస వరలక్ష్మీ పూజలో పాల్గొన్ని శ్రీ భ్రమరాంబ అమ్మవారి కృపకు ప్రాతులు కావలసినదిగా ఆలయ ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమార్ భక్తులకు విజ్ఞప్తి చేసినారు. శ్రీ భ్రమరాంబ అమ్మవారికి విశేషముగా నాల్గవ శుక్రవారము లక్షగాజులతో ప్రత్యేక అలంకరణ జరుగునని గోగినేని లీలాకుమార్ భక్తులకు విజ్ఞప్తి చేసినారు.



## శివాలయం ఉప ప్రధాన అర్చకుడు జాలయ్యకు షోకాజ్ నోటీస్

**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకాని మండల పరిధిలోని నంబూరు గ్రామానికి చెందిన ఉయ్యూరు వెంకట సాంబిరెడ్డి అనే శివ భక్తుడు గత మంగళవారం తన మనవరాలి అన్నప్రాసన చేయించుకోవడానికి శివాలయంలో టికెట్ కొని కార్యక్రమం నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని విధుల్లో ఉన్న శివాలయం ఉప ప్రధాన అర్చకుడు జాలయ్య నిర్వహించారు కార్యక్రమం అయిన తర్వాత భక్తిశ్రద్ధలతో కార్యక్రమం నిర్వహించుకున్న పాప తల్లిదండ్రులు అర్చకుడి కాళ్లకు నమస్కరించి సంతోషంగా 1500 తాంబూలం ఇవ్వబోగా అందుకు అర్చకుడు జాలయ్య నా స్థాయి 1500 కాదని 5116 ఇస్తేనే ఇవ్వండి అని లేకపోతే వద్దని భీష్మించుకొని కూర్చున్నట్లు భక్తుడు ఉయ్యూరు వెంకట సాంబిరెడ్డి తెలిపారు మేము స్థానికులం కాస్త చూసి తీసుకోమని అర్చకుడిని ప్రాధే య పడినప్పటికీ నా పేరు చెబితేనే అందరూ నమస్కరించి ఇచ్చి వెళ్తారు నువ్వు ఇవ్వలేదు అనుకో నీ ఇష్టం నువ్వు ఏమైనా చేసుకో అని అనటంతో దిక్కుతోచక వెంకట సాంబిరెడ్డి శివాలయం డిప్యూటీ కమిషనర్ లీలా కుమార్ ను కలిసి తమకు జరిగిన పరాభవాన్ని డిప్యూటీ కమిషనర్ కు వివరించారు స్పందించిన కమిషనర్ లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తే అతనిపై చర్యలు తీసుకుంటామని సమాధానం ఇవ్వడంతో ఉయ్యూరు వెంకట సాంబిరెడ్డి ఉప ప్రధాన అ- ర్చకుడు జాలయ్య పై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు ఫిర్యాదు అందుకున్న డిప్యూటీ కమిషనర్ లీలా కుమార్ గురువారం ఉప ప్రధానార్చకుడు జాలయ్యకు షో కాస్ నోటీస్ జారీ చేసినట్లు తెలిపారు.

## కాంట్రాక్టర్లతో ఎంపీడీవో సమావేశం

**తెనాలి, మేజర్ న్యూస్ :** మండలలో గతంలో వివిధ రకాల పనులు చేసిన కాంట్రాక్టర్లతో మండల అభివృద్ధి అధికారి అత్తోట దీప్తి గురువారం సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి ఆదేశాలతో ఈ సమాసం ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి దీప్తి మాట్లాడుతూ 2014 నుండి 2019 వరకు మండలంలో ఆయా పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లింపులు కాలేదని అందుకోసం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రభుత్వ ఆదేశానుసారం గుత్తిదారులకు ఇప్పటివరకు ఎంత మొత్తం చెల్లింపైనది ఇంకా ఎంత మొత్తం చెల్లించాల్సిన వివరాలను సేకరించడం జరిగిందని అన్నారు. కాంట్రాక్టర్లకు రావాల్సిన మొత్తాలను కేంద్ర ప్రభుత్వ నిధులనుండి సమీకరించి చెలింపులు చేయనున్నట్లు, వీలైనంత త్వరలో వారి ఖాతాల్లో జమ అయ్యే విధంగా చర్యలు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. కొంతమంది కాంట్రాక్టర్లు ఇప్పటివరకు కొంతమేర కూడా తమకు బిల్లులు రాలేదని పూర్తిస్థాయిలో బిల్లులు ఆగిపోయాయని తమ దృష్టి తీసుకువచ్చారని ఈ విషయన్నీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లనట్టు చెప్పారు. ఎంపీ నిధులు ఇతర నిధుల ద్వారా చేపట్టిన పనులకు సంబంధించి బిల్లులు పెండింగ్లో ఉన్నట్లు ఈ విషయాన్ని కూడా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లనట్లు ఆమె చెప్పారు. కాంట్రాక్టర్ల బిల్లు విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి కాంట్రాక్టర్లు సంతోషంవ్యక్తం చేస్తున్నట్లు ఆమె చెప్పారు. కార్యక్రమంలో ఏపీ డి శివన్నారాయణ ఏఈ వెంకటేశ్వరరావు పశుసంవర్ధక శాఖ వైద్యులు అనూష తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకుంటాం : మంత్రి మనోహర్

### - 14 హెక్టార్లలో పంట నష్టపోయినట్లు అంచనా



**తెనాలి, మేజర్ న్యూస్ :** భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ గురువారం పరిశీలించారు. తెనాలి నియోజకవర్గ పరిధిలోని కొల్లిపర మండలంలో కరకట్ట సమీపంలో వరద ప్రాంతాలను, తెనాలి మండలం గోలి డొంక రోడ్డులో ముంపుకు గురైన పొలాలను ఆయన తెనాలి సబ్ కలెక్టర్ సంజనాసిన్హా, పలువూరు అధికారులు, నాయకులతో కలిసి పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పంట నష్టం వాటిల్లిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ముంపున గురైన ప్రాంతాలు పొలాల వివరాలను అధికారుల ద్వారా తెలుసుకున్నారు. అనంతరం ఆయా గ్రామాల ప్రజలతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో కృష్ణానది నుండి దిగువకు నీటిని విడుదల చేస్తున్నందున ఆయా ప్రాంతాలు ముంపుకు కూడా అవకాశం ఉందని అన్నారు. కృష్ణా నది నుండి 5 లక్షల 50 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నట్లు చెప్పారు. ఆయా ప్రాంతాల్లో ప్రాణ నష్టం, పశువుల నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని సబ్ కలెక్టర్ కు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఇదివరకు వేల మంది రైతులు వేసిన పొలాల్లో 14 హెక్టార్లలో పంట నష్టం జరిగి ఉంటుందని, నష్టం వివరాలు రావాల్సి ఉందని అన్నారు. వర్షాల కారణంగా కొన్ని ప్రాంతాల్లో రోడ్లు దెబ్బతిన్నాయని త్వరలో వాటి మరమత్తు చేసేందుకు చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. అవసరమైతే వరద ముంపు ప్రాంతాలకు అందించేందుకు బియ్యం సరుకులు సిద్ధంగా ఉంచినట్లు చెప్పారు. ముందస్తు చర్యలో భాగంగా హనుమన్ పాలెం వద్ద రెండు బోట్లను కూడా సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించినట్లు చెప్పారు. ప్రభుత్వం రైతులను పౌరుడతను కూడా ఆదుకుంటుందని, రైతులకు విత్తనములు ప్రభుత్వంతో మాట్లాడి ఇప్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు గురువారం సాయంత్రానికి కృష్ణనది నుండి ఆరు లక్షల క్యూసెక్కుల వరకు వరద నీరు పెరిగే అవకాశం ఉందని ఈ నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా గ్రామాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించినట్లు ప్రతి ఇంటికి ఏఎన్ఎం వెళ్లి 10 ఆరోగ్య పరిస్థితినీ వాకబు చేయాలని అన్నారు. తెనాలి మండలం గోలి డొంక పంట పొలాలను గురువారం మంత్రి నాదెండ్ల మనోహర్ పరిశీలించారు. పంట నష్టంపై రైతులతో మాట్లాడి వివరాలు తెలుసులున్నారు. ముంపునకు గురైన ప్రాంతాలు, పొలాల వివరాలను అధికారుల ద్వారా తెలుసుకున్న మంత్రి మనోహర్, భారీ వర్షాలు నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఆదేశించారు. అకాల వర్షాలతో రైతులు కొంత ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నాలుగునెలల్లో నమోదవాల్సిన వర్షపాతం నాలుగు గంటల్లో నమోదవ్వడం వల్ల పంట నీట మునిగిందని అన్నారు. కృష్ణ నది వద్ద రెండో ప్రమాద హెచ్చరిక జారీచేశారని తెలిపారు. ప్రభుత్వం రైతులను, కౌలు రైతులను కూడా ఆదుకుంటుందన్నారు. ఉచితంగా విత్తనాలు అందించే విషయంపై ప్రభుత్వంతో మాట్లాడి రైతులకు అందిస్తామన్నారు. అన్నిరకాలుగా అండగా ఉంటాం అని అన్నారు. గోలీ డొంక రోడ్డును ఇన్నర్ రింగ్ రోడ్డు గా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఈ విషయంపై త్వరలో సబ్ కలెక్టర్ తో చర్చించనున్నట్లు చెప్పారు. రెవెన్యూ వ్యవసాయ మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్య పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ కె వి గోపాలకృష్ణ, రైతు నాయకులు ఈదర పూర్ణచంద్, మాజీ కౌన్సిలర్ మేకల చిట్టిబాబు పలువురు రైతులు పాల్గొన్నారు.

## చిరంజీవి పుట్టినరోజుని సేవాతత్పరతా దినోత్సవంగా ప్రకటించాలి

### - జనసేన జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి

**గుంటూరు మేజర్ న్యూస్ :** ప్రముఖ సినీ నటులు , మెగాస్టార్ , పద్మవిభూషణ్ , డాక్టర్ చిరంజీవి పుట్టినరోజైన ఆగష్టు 22వ తారీఖుని సేవా తత్పరతా దినోత్సవంగా ప్రకటించాలని రాష్ట్ర చిరంజీవి యువత నాయకులు, జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. చిరంజీవి జన్మదిన వారోత్సవాల్లో భాగంగా గురువారం శ్రీనివాసరావుతోటలోని పీకలవాగు కట్ట మీద నివసిస్తున్న పేదలకు నిత్యావసర సరుకులు , బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ సినిమా నటుల అభిమానులంటే కేవలం జేజేలు కొట్టడానికో , కలెక్షన్ రికార్డ్ ల కోసమో కాకుండా వారిని సమాజ సేవ వైపు నడిపించిన ఘనత ప్రపంచ సినీ జగత్తులో ఒక్క చిరంజీవికి మాత్రమే దక్కుతుందన్నారు. గతంలో రక్తదానం చేయాలంటే ఎంతో భయపడేవారని , అలాంటి పరిస్థితుల్లో రక్తదానంపై ప్రజల్లో అవగాహన తీసుకురావటమే కాకుండా తన అభిమానుల్ని ప్రాణదాతలుగా చిరంజీవి మార్చారని కొనియాడారు. బ్లడ్ బ్యాంక్ , ఐ బ్యాంక్ లను నెలకొల్పడమే కాకుండా అవయవ దానంపై సైతం చిరంజీవి చేస్తున్న విస్తృత ప్రచారం సత్ఫలితాలనిస్తుందన్నారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా , ఎలాంటి ఆపద కలిగినా మొదట స్పందించేది చిరంజీవి అభిమానులేనన్నారు. సినీ పరిశ్రమలోనూ , ప్రకృతి వైపరీత్యాల లోనూ , కరోనా వంటి మహమ్మారి ప్రాణాలు తీస్తున్న సమయంలోనూ చిరంజీవి, అయన అభిమానులు చేసిన , చేస్తున్న సేవల్ని పరిగణనలోకి తీసుకొని ఆగస్టు 22 వ తేదీన సేవాతత్పరతా దినోత్సవంగా ప్రకటించాలని ఆళ్ళ హరి కోరారు. కార్యక్రమంలో జనసేన నగర కార్యదర్శి షేక్ మెహబుబ్ బాషా , 22వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు చింతకాయల వెంకట సాయి , సయ్యద్ చాంద్ , నందూరి స్వామి , తేజ తదితరులు పాల్గొన్నారు.



## నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన అంబటి పెదరామయ్య

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా నరసరావుపేట లో మాల మహానాడు కార్యాలయంలో నరసరావుపేట మండలం యల్లమంద గ్రామానికి చెందిన అంబటి రామయ్య ను మాల మహానాడు నరసరావుపేట నియోజకవర్గ అధ్యక్షులు గా జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో మాలల కు తీవ్ర అన్యాయం అన్ని రాజకీయ పార్టీలు చేశాయని మాలలను ఐక్యం చేసేందుకు యువత ముందుకు రావాలని ఎస్సీ వర్గీకరణ విషయంలో మాలలకు జరిగిన అన్యాయం పై గ్రామ స్థాయి ప్రజలకు తెలియజేసేందుకు మాలల ఐక్యత మరియు అభివృద్ధి కోసం అంబటి రామయ్య ముందుకు రావటం అభినందనీయమని రానున్న రోజుల్లో అంబేద్కర్ ఆలోచన విధానంతో జాతీయ,రాష్ట్ర,జిల్లా కమిటీల పిలుపు మేరకు పనిచేస్తూ ఈనెల 19 నుండి 21 వరకు డిల్లీ లో జరుగు ఎస్ సి వర్గీకరణ వ్యతిరేక ధర్నా లో వేలాదిగా మాలలు పాల్గొనాలని పిలుపునిచ్చారు నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన నియోజకవర్గం మాల మహానాడు అధ్యక్షులు అంబటి పెదరామయ్య మాట్లాడుతూ జాతి ప్రజల పక్షాన వారి ఐక్యత కొరకు నిస్వార్థంగా పని చేస్తానని నా ఈ పదవికి కారణమైన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు



నియామక పత్రం అందజేసిన వారిలో మాల మహానాడు నియోజకవర్గ వర్కింగ్ అధ్యక్షుడు విస్తాల జయరావు,నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు సేవా సామేలు,మండల యూత్ అధ్యక్షుడు కోపూరి సురేష్,నన్నం రాము,గేరపాటి మోహన్ రావు, గోదా నీలాంబరం,కొండా ప్రకాష్,వాసుపల్లి ప్రసాద్,అంబటి లోహిత్,చరణ్ బాబు,గోపి తదితరులు పాల్గొన్నారు .

# సంగం డెయిరీ బోనస్ పంపిణీ



**వట్టిచెరుకూరు, మేజర్ న్యూస్ :**
సంఘం డైరీ పాల ఉత్పత్తి దారులకు బోనస్ పంపిణీ చేశారు. సంఘం డైరీ డైరెక్టర్ గొల్లపూడి శ్రీనివాసరావు. గురువారం మధ్యాహ్నం వట్టిచెరుకూరు, లింగంగుంట్ల పాలెం, ముట్లూరు గ్రామాలలోని 257 పాల ఉత్పత్తిదారులకు 3 లక్షల 39 వేల రూపాయలను బోనసులుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంగం డెయిరీ పాలకవర్గ సభ్యులు గొల్లపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ సంగం డెయిరీకి పాలు పోస్తున్న పాల ఉత్పత్తిదారులకు డెయిరీ నుంచి అనేక సేవలు అందిస్తూ రైతుల ఆర్థిక అభివృద్ధి కొరకు డెయిరీ చైర్మన్ శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పనిచేస్తున్నారని అయన చెప్పారు. ఈ కార్యక్రమం లో పాలకేంద్రం అధ్యక్షులు యేదుబాటి శ్రీదేవి , మదన వెంకట రెడ్డి , మున్నంగి సంజీవరెడ్డి, డెయిరీ మేనేజర్ బండ్లమూడి శ్రీకాంత్ గారు డెయిరీ అధికారులు పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

# కొబ్బరి కాయలు, పూజా ద్రవ్యాల విక్రయానికి బహిరంగ వేలం

**– గత ఏడాది కంటే రూ. 16,93, 756ల అదనపు ఆదాయం**

**మంగళగిరి, మేజర్ న్యూస్:**
మంగళగిరి శ్రీ పానకాల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం లో కొబ్బరి కాయలు, పూజా ద్రవ్యాలు, తులసిమాల, ఆధ్యాత్మిక పుస్తకాలు విక్రయించుకునే లైసెన్స్ హక్కు కు గురువారం టెండర్లు, బహిరంగ వేలం పాట నిర్వహించినట్లు సహాయ కమిషనర్ కోగంటి సునీల్ కుమార్ తెలిపారు. ఎగువ సన్నిధిలో కొబ్బరి కాయలు, పూజా ద్రవ్యాలు, తులసి మాల, ఆధ్యాత్మిక పుస్తకాలు విక్రయించుకునే లైసెన్స్ హక్కు కు రూ. 99లక్షలు, కూల్ డ్రింక్స్, వాటర్ బాటిళ్లు, వాటర్ ప్యాకెట్లు, బోండాలు, ఐస్ క్రీమ్‌లు విక్రయించుకునేందుకు రూ.రూ. 4. 75లక్షలు, ఎగువ దిగువ సన్నిధిలతో పాటు ఘాట్ రోడ్డు వెంకటేశ్వర స్వామి ఆలయంలో పచ్చి కొబ్బరి చిప్పలు, గుమ్మడికాయలు ప్రోగు చేసుకునే లైసెన్స్ హక్కుకు రూ. 7,28, 199 లు, ఎగువ సన్నిధిలో టీ స్టాల్ నిర్వహించుకునే హక్కుకు రూ. 3,17,799 లు, దిగువ సన్నిధిలో కొబ్బరికాయలు, తులసిమాల, నేతితో దీపారాధన వత్తులు,పూజా ద్రవ్యాలు విక్రయించుకునే లైసెన్స్ హక్కుకు రూ. 18,06, 866 లకు ఆదాయం ఒనగూరినట్లు సహాయ కమిషనర్ తెలిపారు. గత ఏడాది కంటే రూ. 16,93, 756ల అదనపు ఆదాయం ఒనగూరినట్లు ఆయన తెలిపారు.

# శరణాలయం బాల బాలికలకు అన్నదానం



**మంగళగిరి, మేజర్ న్యూస్ :**
మంగళగిరి – తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి చినకాకాని షైన్ ఆనంద శరణాలయంలో వైజాగ్‌లో ఉంటున్న మంగళగిరికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు మోతుకూరి సుబ్బారావు సతీమణి స్వర్గీయ మోతుకూరి రాజ్యలక్ష్మి జయంతిని పురస్కరించుకొని ఆమె కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం బాల బాలికలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల బాలికల సమక్షంలో మోతుకూరి కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం మోతుకూరి ఫ్రెండ్ సర్కిల్ ప్రతినిధి కొలిశెట్టి రాము మాట్లాడారు. సుబ్బారావు తమ సతీమణి స్వర్గీయ రాజ్యలక్ష్మి పేరు మీద వైజాగ్ లో పేద విద్యార్థులకు ఫీజులు కట్టడం, దివ్యాంగులకు ట్రై సైకిల్స్ పంపిణీ, వృద్ధులకు అన్నదానాలు చేయడంతో పాటు తమ సొంత ఊరిలో కూడా ఆమె పేరు మీద సేవా కార్యక్రమం చేయాలని ఉద్దేశంతో, వైజాగ్ నుంచి వచ్చి బాల బాలికలకు అన్నదాన కార్యక్రమం చేయడం అభినందనీయం అన్నారు. స్వర్గీయ రాజ్యలక్ష్మి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మోతుకూరి ఫ్రెండ్స్ సర్కిల్ ప్రతినిధులు దానబోయిన చెంగారావు, గుడిపాటి వెంకటరమణ, రావూరి శ్రీనివాసరావు, దామర్ల కుబేరస్వామి, గౌస్ బేగ్, వాసిరెడ్డి కుమార్, బొర్రా ధన కోటేశ్వరరావు, శరణాలయం నిర్వాహకురాలు శ్రీమతి సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు : ప్రభుత్వ చీఫ్ విప్ జీవి



**వినుకొండ మేజర్ న్యూస్ :**
79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఎంతోమంది మహనీయుల త్యాగ ఫలితంతో సాధించుకున్న స్వాతంత్రాన్ని, అన్ని రంగాల్లో భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ప్రతి ఒక్కరు ముందడుగు వేయాలని ఆకాంక్షిస్తున్నాం. ఆనందాలు నిండుగా సాగే జెండా పండుగ మన దేశ సమత, మమతలకు నిదర్శనం. శాంతి, అహింస, సామరస్యాలతో మెలుగుతూ మువ్వన్నెల పతాకంలా కలిసి మెలిసి ఉందాం.

# అనధికారిక డాబాలు రెస్టారెంట్లపై ఉక్కు పాదం మోపిన ఎక్సైంజి యస్ఐ వినీల




**వినుకొండ మేజర్ న్యూస్ :**
వినుకొండ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని వినుకొండ పట్టణంలో అనాధికారిక రెస్టారెంట్ మరియు దాబాలపై విస్తృతంగా దాడి చేసి ఇద్దరు వ్యక్తులు అరెస్టు చేయడం జరిగినది వారిపై ఓపెన్ డ్రింకింగ్ కేసులు రాయడం జరిగింది ఈ సందర్భంగా ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వినీల మాట్లాడుతూ అనుమతి లేని డాబాలు మరియు రెస్టారెంట్ లో మద్యం సేవించడం నేరము ఆ విధంగా మద్యం సేవించిన వారిపై మరియు ప్రోత్సహించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనబడును అని పట్టణంలోని అనాధికారిక దాబాలు రెస్టారెంట్ వారిని హెచ్చరించడం జరిగింది.




# ఎయిమ్స్ ఆసుపత్రిలో అమృత ధార బ్రెస్ట్ ఫీడింగ్ క్యాబిన్ ప్రారంభం

**మంగళగిరి, మేజర్ న్యూస్ :**
రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి అధ్యక్షులు శెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో గురువారం మంగళగిరి–తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో రోటరీ ఇంటర్నేషనల్ (3150) రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి ఆధ్వర్యంలో రూ. 1. 50లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన అమృత ధార బ్రెస్ట్ ఫీడింగ్ క్యాబిన్‌లను పిడిజి రాజలక్ష్మి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రోటరీ ప్రతినిధులు మాట్లాడుతూ హాస్పిటల్స్ కి వచ్చేటువంటి తల్లులు తమ చిన్నపిల్లలకు పాలివ్వడానికి ఈ అమృతధార బ్రెస్ట్ ఫీడింగ్ క్యాబిన్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. రూ. 1. 50లక్షలతో ఏర్పాటు చేసిన ఈ క్యాబిన్‌లో తల్లులు సౌకర్యవంతంగా కూర్చుని తమ బిడ్డలకు పాలు ఇచ్చేందుకు రెండు సోపాలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎయిమ్స్ డాక్టర్లు మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి ప్రతినిధులు ఎయిమ్స్ హాస్పిటల్స్ బ్రెస్ట్ ఫీడింగ్ క్యాబిన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం రోటరీ ప్రతినిధులు బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ పూర్ణ చంద్రరావు, రోటరీ క్లబ్ అఫ్ తాడేపల్లి అధ్యక్షులుశెట్టిరామకృష్ణ, కార్యదర్శి జెట్టి శ్రావణి, కోశాధికారి నగేష్, పాస్ట్ ప్రెసిడెంట్స్ మున్నంగి వివేకానంద రెడ్డి ,రావూరి రమేష్ బాబు,క్లబ్ సభ్యులు బుర్రముక్కు శ్రీ రామిరెడ్డి ,కళ్ళం రాజశేఖర్ రెడ్డి, జక్కిరెడ్డి ప్రభాకర రెడ్డి,శెట్టి కేశవరావు,పలగాని శ్రీకాంత్, చొప్పర బుల్లిబాబు,స్వాతి, శ్రీలత,బుల్లికోటేశ్వరరావు, సూర్యనారాయణ,గోపాలం సాంబశివరావు,జగదీష్, ఎయిమ్స్ డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.




# పెనుమూలి పిఏసిఎస్ సంఘం అధ్యక్షులుగా టి.శంకర్రావు నియామకం





**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల 0లోని పెనుమూలి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులుగా కేఆర్ కొండూరు గ్రామానికి చెందిన టి . శంకర్రావు గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. పెనుమూలికి చెందిన షేక్ మౌలాలి ,దున్ని జోజి బాబులు సంఘ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షులుగా ఎన్నికైన శంకర రావును సభ్యులను పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ అనిత ,నందిపాటి జోగారావు ,ఎం శ్రీనివాసరావు ఎన్ . రవి ఏ కళ్యాణ్ చక్రవర్తి ,పోసాని వెంకట అప్పారావు, కే . భాస్కరరావు, కే. వెంకటేశ్వరరావు, టి . రాంబాబు ,కార్యదర్శి నాయుడు కృష్ణారావు ,గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాల్టీలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**తెనాలి, మేజర్ న్యూస్:** భారీ వర్షాల కారణంగా తలెత్తే సమస్యలు ఎదుర్కొనేందుకు ప్రత్యేక టీములను ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ వి ఎం లక్ష్మీపతిరావు తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పురపాల సంఘ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పురపాలక సంఘ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచిన, ఎక్కడైనా పూరిళ్ళు వంటివి పడిపోయిన చెట్లు విరిగి పడిపోయినా తమకు సమాచారం ఇవ్వాలని, వెంటనే ఆ సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక టీం ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలను దృష్టిలో ఉంచుకొని 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వర్షాలను దృష్టిలో ఉంచుకొని పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆయన చెప్పారు. వర్షాలు కురుస్తున్నందున ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

# భక్తి రసాన్ని కురిపించిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి చరిత్ర నాటకం



**తెనాలి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కొత్తపేటలోని రామకృష్ణ కవి కళాక్షేత్రంలో గురువారం సాయంత్రం ప్రదర్శించిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి చరిత్ర భక్తిరస నాటకం ప్రేక్షకులను ఎంతగానో అలరించింది. ప్రముఖ హార్మోనిస్టు, కీర్తిశేషులు దీపాల సుబ్రహ్మణ్యం మానస పుత్రిక, రాష్ట్ర ప్రభుత్వం నుండి నంది అవార్డు అందుకున్న నాటక సమాజం శ్రీ విజయలక్ష్మి శ్రీనివాస నాట్య మండలి తెనాలి వారిచే సురభి కళాకారుల వారి భారీ సెట్టింగులతో, 25 మంది కళాకారులతో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జీవిత చరిత్రను నాటక రూపంగా ప్రదర్శించారు. నాటక ప్రదర్శనకు ముందు బొల్లిముంత శివరామకృష్ణయ్య ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి చందు సుబ్బారావు స్వాగతం పలుకగా, తెనాలి పట్టణ రంగస్థలం కళాకారుల సంఘం అధ్యక్షురాలు బుర్ర జయలక్ష్మి, గ్రీన్ ఫౌండేషన్ అధినేత గుంటి వెంకట్ తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి చిత్రపటానికి పూజలు చేశారు. ప్రముఖ హార్మోనిస్టు, దివంగత దీపాల సుబ్రహ్మణ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రదర్శన వివిధ ప్రాంతాల నుండి ప్రముఖులు, కళాభిమానులు తరలివచ్చి నాటక ప్రదర్శనను ఎంతో ఆసక్తిగా తిలకించారు. కళాకారులు తమ తమ పాత్రలలో లీనమై శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారి జీవిత చరిత్రను కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించారు.

# ఆర్.వి.ఆర్ & జె.సి.లో వంద శాతం సీట్ల భర్తీ



**గుంటూరు మేజర్ న్యూస్ :** 2025-26 సంవత్సరానికి ఇంజనీరింగ్ కళాశాలల్లో ప్రవేశానికి APEAMCET కన్వీనర్ కోటా 2nd ఫేస్ అలాట్మెంటును రాష్ట్ర ప్రభుత్వం గురువారం విడుదల చేసింది. దీనికి సంబంధించి గుంటూరు రూరల్, చౌడవరం లోని ఆర్.వి.ఆర్ & జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను అన్ని బ్రాంచీలలో, అన్ని సీట్లు వంద శాతం భర్తీ కావడం సంతోషకరమైన విషయమని కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా.జగదీష్‌కె. మద్దినేని మరియు ఇతర పాలకవర్గ సభ్యులు తెలియచేసారు. తమ కళాశాలలో ఇంజనీరింగ్ సీట్ల ప్రవేశ ప్రారంభ, ముగింపు ర్యాంకులు గత సంవత్సరం కన్నా ముందస్తు మెరుగైన ర్యాంకులతో సీట్ల భర్తీ ప్రక్రియ జరగడంతో పాటూ, కోర్ ఇంజనీరింగ్ బ్రాంచులలో కూడా ఉత్తమ ర్యాంకులతో అన్ని సీట్లు భర్తీ అవడం, ఇది విద్యార్థుల తల్లిదండ్రులు తమ కళాశాలకు ఇస్తున్న ప్రధమ ప్రాధాన్యతకు నిదర్శనమని కళాశాల కార్యదర్శి రాయపాటి గోపాలకృష్ణ మరియు కోశాధికారి డా.కృష్ణప్రసాద్ తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో కంప్యూటర్ కోర్సులలోనే గాకుండా సంప్రదాయ కోర్సులైన సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ మరియు కెమికల్ ఇంజనీరింగ్ విభాగాలలో కూడా ఈ విద్యాసంవత్సరంలో వంద శాతం సీట్లు భర్తీ కావడం శుభపరిణామంగా భావిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్ పేర్కొన్నారు. కౌన్సిలింగ్‌లో ఆర్.వి.ఆర్ & జె.సి.ఇంజనీరింగ్ కళాశాలను ఎంపిక చేసుకున్న సందర్భంగా కళాశాల అకడమిక్ అండ్ ఆర్ & డి డైరెక్టర్ డా.కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ & అడ్మినిస్ట్రేషన్ డా.ఎన్.వి.శ్రీనివాసరావు, మరియు కళాశాల సిబ్బంది విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.

# కడపలో వైఎస్ కుటుంబ 50 ఏళ్ల అరాచకాలకి తెరపడింది

**- ఎమ్మెల్యే యరపతినేని**



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** కడప జిల్లాలో వైఎస్ కుటుంబం 50 ఏళ్ల అరాచకాలు, హింసకి తెరపడిందని టీడీపీ సీనియర్ నేత, గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. గురువారం విడుదల చేసిన వీడియోలో ఆయన మాట్లాడుతూ గత 50 ఏళ్లుగా ప్రజాస్వామ్యానికి పాతరేసి ఎవరినీ ఓటేయనీయకుండా రిగ్గింగ్ చేసి గెలిచారని ఆరోపించారు. తమది గొప్ప కుటుంబమని చెప్పుకునే వైఎస్ కుటుంబం పులివెందులలో డిపాజిట్ కూడా తెచ్చుకోలేకపోయిందని మండిపడ్డారు. పులివెందుల, ఒంటిమిట్టలో టీడీపీని భారీ మెజారిటీతో గెలిపించారని తెలిపారు. 50 ఏళ్లుగా ప్రజలను ఓటేయనీయకుండా ఎన్నో ఇబ్బందులకు గురిచేశారని విమర్శించారు. హత్యలు, దాడులు, మానభంగాలు, ఆస్తుల ధ్వంసంతో ప్రజాస్వామ్యానికి పాతరేశారని దుయ్య బట్టారు. జగన్ ఏడుపులు, పెడబొబ్బలు పెట్టి చంద్రబాబు పై అవాకులు చెవాకులు పేలుతున్నారని పేర్కొన్నారు. ప్రకృతి చాలా గొప్పదని 2024 ఎన్నికల్లో వైసీపీ కి 151 నుంచి 11కి పడేసిందని గుర్తు చేశారు. చంద్రబాబుకు కాదు జగన్ రెడ్డికే 2024 చివరి ఎన్నికలని జోస్యం చెప్పారు. పులివెందుల, ఒంటిమిట్టలో జరిగిన ఎన్నికలే ప్రజాస్వామ్యానికి నిలువుటద్దమని ఒళ్లుదగ్గర పెట్టుకుని నాలుక అదుపులో ఉంచుకుని మాట్లాడాలని జగన్‌ను యరపతినేని హెచ్చరించారు. ప్రజాస్వామ్యాన్ని బతికించిన పులివెందుల, ఒంటిమిట్ట ప్రజలకు ధన్యవాదాలని రాబోయే ఎన్నికల్లో కూడా ప్రజాస్వామ్యాన్ని బతికించాలని ఎమ్మెల్యే యరపతినేని విజ్ఞప్తి చేశారు.

# పులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచింది : ఎమ్మెల్యే జూలకంటి



**మాచర్ల మేజర్ న్యూస్ :** పులివెందులలో మూడు దశాబ్దాల రౌడీ రాజకీయానికి కూటమి చెక్ పెట్టిందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి గురువారం ఓ ప్రకటనలో అభిప్రాయపడ్డారు. 30 ఏళ్లుగా నిరంకుశత్వ ఏకగ్రీవాలకు స్వస్తి చెప్పి ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టేందుకు పులివెందుల, ఒంటిమిట్ట మండలాలకు జరిగిన జెడ్పీటీసీ ఉప ఎన్నికల నిర్వాహణకు ఎన్నికల కమిషన్‌కు కూటమి ప్రభుత్వం పూర్తిగా సహకరించిందని ఆయన పేర్కొన్నారు. అభ్యర్థులు స్వతంత్రగా పోటీపడిగా ప్రజలు స్వేచ్ఛగా వారి ఓటు హక్కును వినియోగించుకున్నారని వివరించారు. జగన్ రెడ్డి నియంతృత్వ పోకడలకు గతంలో జరిగిన స్థానిక సంస్థల నిరంకుశ ఏకగ్రీవాలే నిదర్శనం అని మండిపడ్డారు. పులివెందుల, ఒంటిమిట్టలో కూటమి బలపర్చిన అభ్యర్థులు ఘన విజయం సాధించారని ఇది ప్రజా విజయం అని కొనియాడారు.

జగన్ పై పులివెందుల ప్రజల ఏ స్థాయిలో అసంతృప్తితో ఉన్నారో ఈ జెడ్పీటీసీ ఎన్నికల్లో జరిగిన ఓటింగ్ సరళే నిదర్శనమన్నారు. ఇప్పటికైనా జగన్ నీచ రాజకీయాలు మాని బుద్ధి తెచ్చుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అయిల్ దొంగతనం కేసులో బొల్లాపల్లి మండల వాసులు



**బొల్లాపల్లి మేజర్ న్యూస్ :** రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీల్లో, బస్సుల్లో అయిల్ చోరీకి పాల్పడుతున్న నలుగురు వ్యక్తులు అరెస్టు ఒక ఇన్నోవా వాహనం, కాలీ రొమ్ములు స్వాధీనం వినుకొండ ఉమ్మడి ప్రకాశం జిల్లాలో అయిల్ చోరీకి పాల్పడుతున్న దొంగలను అద్దంకి పోలీసులు అరెస్టు చేశారు...రాత్రి వేళల్లో రోడ్డు పక్కన పార్కింగ్ చేసి ఉన్న లారీల్లో, బస్సుల్లో అయిల్ దొంగతనం చేస్తున్న పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలం సీతారామపురం తండా కు చెందిన నలుగురుని పోలీసులు అరెస్టు చేశారు... వారి వద్ద కాళీ రమ్ములను, వారు ప్రయాణిస్తున్న ఇన్నోవా వాహనం ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు... నిందితులు గతంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా తో పాటు, పల్నాడు జిల్లా లో పలు ప్రాంతాల్లో అయిల్ చోరీకి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.

# కృష్ణాష్టమి వేడుకలతో కళకళలాడిన ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్



**నరసరావు పేట రూరల్ మేజర్ న్యూస్:** నరసరావుపేటలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించగా సంప్రదాయ ఆటలు పాటలు, నృత్యాలతో వేదికను కళకళలాడించారు ఈ సందర్భంగా విద్యార్థులు దహీ హాండీ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు. పాఠశాల ప్రాంగణం పూలతో, అలంకరణలతో అందంగా ముస్తాబైంది. స్కూల్ చైర్మన్ నాగోతు ప్రకాష్ రావు మాట్లాడుతూ ఇలాంటి పండుగలు విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలను సమాజపట్ల గౌరవాన్ని పెంపొందిస్తాయి అని తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ నాగోతు సబిత ప్రిన్సిపాల్ రేఖ ఫులేకర్ అకాడమిక్ నాన్-అకాడమిక్ సిబ్బంది విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కార్మికులు, రోజువారి కూలీలను ప్రభుత్వం ఆదుకోవాలి...!!



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల వివిధ రంగాల్లో పనిచేస్తున్న కూలీలకు పనులు లేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయంతో పాటు నిత్యావసర సరుకులు పంపిణీ చేసి ఆదుకోవాలని లోక్ జనశక్తి పార్టీ(రామ్ విలాస్) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. సత్తెనపల్లి జిల్లా కార్యాలయంలో గురువారం ఆయన పాత్రికేయలతో మాట్లాడారు. మూడ్రోజులుగా వర్షాలు పడుతూనే ఉన్నాయని మరో మూడ్రోజులు పడే అవకాశాలు ఉన్నట్లుగా వాతావరణశాఖ అధికారులు తెలియజేస్తున్నారని పేర్కొన్నారు. దీంతో భవన నిర్మాణ రంగం పై ఆధారపడిన 32 రంగాలతో పాటు వ్యవసాయ తదితర వాటిల్లో పనిచేసే కూలీలకు పనులు లేక ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. వీరికి చౌక దుకాణాల ద్వారా సన్న బియ్యం, కంది పప్పు, నూనె తదితర నిత్యావసర సరుకులతో పాటు ఒక్కొక్క కుటుంబానికి కొంత ఆర్థిక సాయం అందించాలని ఆయన సూచించారు.

కాంట్రాక్టు దగ్గర పనిచేసే కార్మికులకు మానవతా దృక్పథంతో వెంటనే ఆర్థిక సహాయం అందించి వారు ఇబ్బందులు పడకుండా చూడాలని పేర్కొన్నారు. అంతేకాకుండా వివిధ స్వచ్ఛంద సంస్థలు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు, ప్రజా సంఘాలు , వివిధ రాజకీయ పార్టీ నాయకులు అయా కార్మికులను ఆదుకునేందుకు మీ వంతుగా తోడ్పాటు అందించాలని అయన కోరారు.

# స్త్రీశక్తి పథకాన్ని అన్ని బసుల్లో అమలు జరపాలి



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం రేపటి నుండి అమలు చెయ్యబోతున్న స్త్రీ శక్తి పథకం ద్వారా అన్ని రకాల బస్సులలోనూ స్త్రీలకు ఉచిత ప్రయాణం అమలు చెయ్యాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, బీసీ సెల్ స్టేట్ జనరల్ సెక్రటరి రాజారపు శివ నాగేశ్వరరావు గురువారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం ఐదు రకాల బస్సులలోనే స్త్రీ శక్తి పథకం అమలు చెయ్యడం సరికాదని సప్తగిరి ఎక్స్‌ప్రెస్‌లు, సూపర్ డీలక్సులను, అల్ట్రా డీలక్సులను, స్టార్ లైన్లు, అన్ని రకాల బస్ లోను, నాన్ స్టాపులు, అంతరాష్ట్ర సర్వీసులు, కాంట్రాక్టు సర్వీస్ లు, చార్టేడ్ సర్వీస్ లోను, తిరుపతి, శ్రీశైలం,అన్నవరం, ఒంటిమిట్ట మొదలగు పుణ్య క్షేత్రాలకు అన్ని డిపోల నుండి ఉచిత ప్రయాణం అమలు చెయ్యాలని, ప్రతి పల్లెకు, బస్ సర్వీస్‌ను పునరుద్ధరించాలని ప్రజా రవాణా సరిగా ఉంటేనే ఆకుపెన్సీ పెరిగి రాష్ట్ర ఆదాయం పెరగటంతో పాటు మహిళల ఉత్పాదకతో రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతుందని, ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్, మెకానిక్ పోస్టులను, శాశ్వత ప్రాతిపదికన నియామకాలు చెయ్యాలని, కొత్త ఆర్టీసీ బస్సులను కొనుగోలు చెయ్యాలని కోరారు.

# 30 ఏళ్ల అరాచక పాలనకు చరమగీతం : యాగంటి



**మాచర్ల మేజర్ న్యూస్:** అరాచకాలు రిగ్గింగ్లతో ఇప్పటివరకు గెలుస్తూ వచ్చిన వైయస్ అడ్డాలో మొదటి సారి ప్రజాస్వామ్యం గెలిచిందని మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు అన్నారు. పులివెందుల ఒంటిమిట్ట స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి కూటమి ప్రభుత్వం విజయకేతనం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం మాచర్ల పట్టణంలోని తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇప్పటివరకు ప్రజాస్వామ్యం ఖూనీ జరిగిన పులివెందులలో మొదటి సారి ప్రజాస్వామ్యం గెలవడం పట్ల ప్రజల్లో హర్షం వ్యక్తం అవుతుందన్నారు. ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవడం వలన కనీసం వైకాపాకు డిపాజిట్లు కూడా రాలేదని ఎద్దేవా చేశారు. 30 ఏళ్ల అరాచక పాలనకు అక్కడి ప్రజలు చరమగీతం పాడి జగన్‌కు బుద్ధి చెప్పారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అందిస్తున్న సుపరిపాలనకు తాజా ఎన్నికల ఫలితాలు నిదర్శనం అన్నారు. ఓటమి భరించలేక మాజీ ముఖ్యమంత్రి జగన్ అడ్డగోలుగా విమర్శలు చేయడాన్ని తప్పుపట్టారు. తండ్రి వయసున్న చంద్రబాబును జగన్ ఇష్టం వచ్చినట్లు దుర్భాషలాడటం మానుకోవాలని చెప్పారు. జగన్ పైశాచిక ఆనందం పొందడానికి చంద్రబాబుపై విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు. గత ఐదేళ్ల పాలనలో జగన్ చేసిన పరిపాలన వల్ల అన్ని వ్యవస్థలు నాశనమయ్యాయి విమర్శించారు. రాష్ట్రంలో ఎప్పుడు ఏ ఎన్నికలు జరిగినా తాజాగా పులివెందులలో వచ్చిన ఫలితాలే వస్తాయని యాగంటి పేర్కొన్నారు. పులివెందుల ఒంటిమిట్టలో ఓటర్లను భయభ్రాంతులను చేసింది వైసీపీ అని చెప్పారు. స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకున్న తర్వాత పులివెందల ఓటర్ల మొహాల్లో కొత్త వెలుగులు నిండాయని అన్నారు. ఇకనైనా జగన్ తన బుద్ధి మార్చుకుని అధికార పార్టీపై విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.

